తెలంగాణ
ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శనివారం 11 - 04 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 2

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం కోసం పాటుపడాలి

ప్రజావారధి/ఆలేరు

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు ఎండి.సయ్యద్ అన్నారు. ఆలేరు మండలం మందనపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు అన్నిరకాల వసతులు కల్పిస్తుందని, ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం లాంటి సదుపాయాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు వచ్చే ఏడాది నుంచి అందించనున్న ప్రత్యేక కిట్ల గురించి వివరించారు. విద్యాబోధన, సాంకేతిక అంశాలు, క్రీడలు, పలు అంశాల్లో రాణించేలా చొరవ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక నర్సయ్య, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్యవైశ్య మఠంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ట



ప్రజావారధి/ఆలేరు

ఆలేరు మండలం కొలనుపాకలో ఆర్యవైశ్య మఠంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాపన ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నాగేశ్వరస్వామి సహిత కన్యకాపరమేశ్వరి, విఘ్నేశ్వర స్వామి విగ్రహాలను వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా సంప్రదాయ రీతిలో ప్రతిష్టించారు. యజ్ఞం జరిపి పూర్ణాహుతి నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు విగ్రహ ప్రతిష్టాపక ఉత్సవాలకు హాజరయ్యారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి రవీందర్ గుప్తా, దిడిగం వీరయ్య గుప్తా, ఉమామహేశ్వర్, సంగు కృష్ణమూర్తి గుప్తా, మిరియాల ఉమేష్ గుప్తా, శ్రావణ్ కుమార్ గుప్తా, అంజయ్య గుప్త తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక





# పేద ప్రజల సంక్షేమమే
# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ◻ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

**ప్రజావారధి/శాలిగౌరారం**
పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండలం తిరుమలరాయినిగూడెం గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రజాపాలనే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నార న్నారు. రైతులు ధాన్యాన్ని తేమ, చెత్తాచెదారం లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చి అమ్ముకుని ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాడ కవితసురేష్‌రెడ్డి, తహసీల్దార్ బిట్ల వరప్రసాద్, పీఆర్ డీఈ కొండయ్య, ఏవో సౌమ్యశృతి, సంఘం సీఈవో నిమ్మల ఆంజనేయులు, సర్పంచులు శేఖర్ బాబు, కట్టగూరి సురేందర్ రెడ్డి, తోటకూరి పరశు రాములు, ఉపసర్పంచ్ వడ్లకొండ వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన



సుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల రమేష్, నాయకులు చామల జైపాల్ రెడ్డి, చింత ధనుంజయ్, కర్నాటి కృష్ణ, మల్గ వీరయ్య, పోల్దాస్ నరేష్, పుల్లూరి దేవేందర్, నూతి నాగరాజు, గుండ్ల వెంకన్న, కూరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.